ప్రజాశక్తి
బుధవారం 20 డిసెంబర్ 2023 5
శ్రీ సత్యసాయి




సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గత కొన్ని రోజులుగా వైసిపి అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా ప్రక్షాళన మొదలు పెట్టిన విషయం తెలిసిందే. మార్పులు, చేర్పులు అంతటా చేపడుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనూ భారీగా మార్పులుంటాయని గత కొంతకాలంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో మొట్టమొదటిసారి ముగ్గురు నేతలకు పిలుపురావడం చర్చనీయాంశమైంది. వీరికి అధిష్టానం ఏమి చెబుతుందోనన్న ఆత్రుత, ఆందోళన జిల్లా నేతల్లో నెలకొంది.

ఆ ముగ్గురికి ఏమి చెబుతారు.?

◆ అధికార పార్టీ నేతల్లో ఆసక్తి
◆ మొదటి విడతలో ముగ్గురు నేతలకు పిలుపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



వైసిపి అధిష్టానం నుంచి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, మంత్రి ఉషశ్రీచరణ్, పెనుకొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శంకర నారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే, విప్ కాపు రామచంద్రారెడ్డిలకు పిలుపు వచ్చింది. మంగళవారానికే పిలుపు వచ్చినప్పటికీ పశ్చిమ గోదావరి జిల్లా నేతల చర్చలు ముగియలేదు. దీంతో వీరితో వైసిపి అధిష్టానం సమావేశం అవలేదు. అయితే ఈ ముగ్గురు అయుబాబులో ఉండాలని సూచించినట్లు సమాచారం. మూడు స్థానాల్లో మార్పుల్లో భాగంగానే పిలుపులొచ్చినట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మంత్రి ఉషశ్రీచరణ్ సర్వేల్లో పూర్తిగా వ్యతిరేకత రావడమే కాకుండా స్థానిక నేతలు కూడా తీవ్రంగానే వ్యతిరేకిస్తున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొన్ని నెలల క్రితం నియోజకవర్గాల సమీక్షలు నిర్వహించారు. ఆ సమయంలో నియోజకవర్గ ముఖ్య నేతలతో ముఖాముఖి అయ్యారు. ఆ సమయంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి వైసిపి నేతలెవరూ హాజరవలేదు. అప్పట్నుంచే వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. ఈ నేపథ్యంలోనే ఈమెను అధిష్టానం పిలుపునివ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే ఈ నియోజకవర్గం నేతలతో విప్ కాపురామచంద్రారెడ్డి టచ్‌లో ఉంటున్నారు. పిలిపించిన నేతల్లో ఈయన కూడా ఉన్నారు. కాపు రామచంద్రారెడ్డిని కళ్యాణదుర్గంకు మార్చే అవకాశాలున్నాయన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. ఇందులో భాగంగానే ఆయన అధిష్టానం సంకేతాల మేరకే కళ్యాణదుర్గం నేతలతో టచ్‌లో ఉంటున్నట్లు తెలుస్తోంది. కళ్యాణదుర్గంకు కాపు రామచంద్రారెడ్డిని మారిస్తే మంత్రి పరిస్థితి ఏమిటన్న చర్చ నడుస్తోంది. దీనిపై ఇప్పుడు పార్టీ ముఖ్య నేతల సమావేశం తరువాత స్పష్టత వచ్చే అవకాశముంది. ఇక పిలుపు వచ్చిన వారిలో మాజీ మంత్రి శంకర నారాయణ ఉన్నారు. ఆయనకు మొదట మార్పు తప్పదని అనుకున్నప్పటికీ తరువాత తనకేనన్న ధీమాతోనున్నారు. ఇప్పుడు ఆయనకు పిలుపురావడంతో మార్పు తప్పదా అన్న చర్చ నడుస్తోంది. పెనుకొండ నియోజకవర్గంలోనూ ఈయనకు సొంత నేతల నుంచే అసమ్మతి పోరు తీవ్రంగానే ఉంది. మార్పు ఉండబోతోందన్న ప్రచారం జరిగిన వెంటనే నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కొందరు తిరుగుబాటు బావుటా ఎగువ వేశారు. ఆయన్నే కొనసాగిస్తే పార్టీకి, పదవులకు రాజీనామాలు చేస్తామంటూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కొందరు బాహాటంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో పెనుకొండ నుంచి ఆయన్ను తప్పించే అవకాశాలే మెండుగానున్నట్టు ప్రచారం నడుస్తోంది. ఈయనను హిందూపురం పార్లమెంట్‌కు పోటీ చేయించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదికూడా ముఖ్య నేతల సమావేశం తేలే సూచనలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ముగ్గురు నేతలకు అధిష్టానం పిలుపురావడంతో జిల్లా వైసిపిలో రాజకీయ వేడి రగిలినట్టయింది. తరువాతి వంతులో ఇంకెవరెవరికి వస్తాయన్న చర్చ కూడా నడుస్తోంది.

దిగిరాకుంటే.. దింపేస్తాం..!



ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ పెనుకొండలో గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు



బుక్కపట్నంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం, సిఐటియు, జనసేన నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

◆ ప్రభుత్వానికి అంగన్‌వాడీల హెచ్చరిక
◆ 8వ రోజు జిల్లా వ్యాప్తంగా సమ్మె హోరు
◆ పలు ప్రాంతాల్లో వంటావార్పు, సహపంక్తి భోజనాలు
◆ అంగన్‌వాడీ కేంద్రాలు తెరవడాన్ని అడ్డుకున్న స్థానికులు

'న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తాము సమ్మెల్లోకి వెళ్లాం.. ప్రభుత్వం స్పందించి వీటి పరిష్కారంపై దృష్టి సారించాలి. ప్రభుత్వం మొండి పట్టు వీడి దిగిరాకుంటే వచ్చే ఎన్నికల్లో ఆ ప్రభుత్వాన్నే దింపేస్తాం'. అంటూ అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె జిల్లాలో ఉధృతంగా కొనసాగుతోంది. అన్ని మండలాల్లో నిరసన హోరుతో సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం అంగన్‌వాడీలపై వివిధ రూపాల్లో ఒత్తిడి చేస్తున్నప్పటికీ పట్టువిడవక పోరాట స్ఫూర్తితో ఆందోళనలను కొనసాగిస్తున్నారు. సమ్మె సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను మూత వేసి ఆయా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద టెంట్లు వేసి దీక్షలు చేస్తున్నారు. ఐసిడిఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిని ప్రజల సాయంతో అంగన్‌వాడీలు అడ్డుకుంటున్నారు. వంటా వార్పు,గడ్డితింటూ, ఉరితాళ్లు మెడకు వేసుకుని ఇలా పలు వినూత్న రీతిల్లో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

తగ్గని సమ్మె హోరు

పొరపాట్లు లేకుండా ఓటరుజాబితా

◆ ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాను వేగవంతం చేయాలి ◆ ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మురళీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



ధర్మవరంలో బిఎల్‌వోలతో ఓటరు జాబితాపై వివరాలు తెలుసుకుంటున్న మురళీధర్‌రెడ్డి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024లో భాగంగా ఓటరు జాబితాను ఎలాంటి పొరబాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా వివిధ అంశాల పరిశీలన నిమిత్తం మంగళవారం ఆయన ధర్మవరంలో పర్యటించారు. పట్టణంలోని దుర్గానగర్, సుందరయ్యనగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఓటు హక్కు ఉందా? ఓటు ఏమైనా తొలగించారా? తొలగిం చేప్పుడు మీ అనుమతి తీసుకున్నారా.? ఇంకా ఏమైనా సమస్యలున్నాయా అంటూ ఓటర్లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంటికి తాళాలు వేసినా వాటిని కూడా పరిశీలిస్తూ తాళం వేసిన వివరాలను వారికి ఓటు హక్కు ఉందా అని పక్కింటి వారిని అడిగి తెలుసుకున్నారు. దుర్గానగర్‌లో 27/11-13లో నివసిస్తున్న నాగేంద్ర ఇంటిని సందర్శించారు. ఫారం-6,7,8 ఓటు హక్కు వినియోగంలో గానీ తొలగింపులు, చేర్పులు, మార్పులు, బదిలీల విషయంలో అధికారులు కచ్చితంగా ఎన్నికల నిబంధనలను పాటించాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న, తహశీల్దార్ యుగేశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం తేవాలి

పుట్టపర్తి క్రైమ్: యువ ఓటర్లను నమోదు గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని ప్రశాంతి గ్రామ్‌లో మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు 107 పోలింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్డీవో భాగ్యరేఖ, తహశీల్దార్ నవీన్‌కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరినీ నూతన ఓటర్లుగా గుర్తించాలన్నారు. ఎక్కడా బలవంతంగా ఓట్లను తొలగించరాదని బిఎల్‌ఓలను ఆదేశించారు. మతి చెందిన లేదా నియోజకవర్గ విడిచిపెట్టిన వ్యక్తులకు సంబంధించి వ్యక్తులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఓట్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడుదాం : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వాడి ఇంధనం ఆదా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో విద్యుత్ ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ విద్యుత్ ఆదా చేసి భావితరాలకు భరోసానివ్వాలన్నారు. వారం రోజులపాటు రైతులు, ప్రజలకు విద్యుత్ ఆదాకు సంబంధించి వివిధ కార్యక్రమాల నిర్వహించి వారిని చైతన్య పరచనున్నట్లు చెప్పారు. అవసరం లేనప్పుడు ఏసీలను బల్బులను ఫ్యాన్లను ఎప్పటికప్పుడు ఆఫ్ చేయాలన్నారు. వీధిలైట్లు పగటిపూట వెలగకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వాటిని స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఈఈ మోసెస్, ఎడిఇ శర్వానన్, ఏఈలు నారాయణమ్మ, శీనా నాయక్, నారాయణస్వామి పాల్గొన్నారు.



ఇంధన పొదుపు వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

కుష్టువ్యాధిని నిర్మూలిద్దాం

జిల్లాలో కుష్టు వ్యాధి అనుమానిత కేసులు గుర్తించి, వారికి సరైన వైద్య చికిత్సలు అందించి దానిని పూర్తిగా నివారించేందుకు కృషి చేద్దామని కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కుష్టి రోగుల గుర్తింపు కార్యక్రమంలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుంచి జనవరి 12వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటింటా కుష్టు వ్యాధి గుర్తింపులో భాగంగా సర్వే నిర్వహించాలన్నారు. ఆశ వర్కర్, వాలంటర్‌లు బృందంలో ఉండి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ ఎస్‌వి.కృష్ణారెడ్డి డిపిఎంఒ డాక్టర్ కొల్లాయి నాయక్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మికుమారి, డాక్టర్ రఘురామరెడ్డి, ఆర్డీటీ బత్తలపల్లి డ్యూటీ పారా మెడికల్ అధికారులు వెంకటరమణారెడ్డి, కుమార్‌రెడ్డి, జిల్లా ప్రజా ఆరోగ్య అధికారిని వీరమ్మ, డెమో బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

కదిరి వైసిపి నేతలకు
అధిష్టానం పిలుపు.!

ప్రజాశక్తి-కదిరి అర్బన్

కదిరి అధికార వైసిపి టికెట్టుపై నేతల్లో జోరుగా చర్చలు మొదలయ్యాయి. ఈ టికెట్టు కేటాయింపు విషయంపై నియోజకవర్గం ముఖ్య నాయకులకు అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం. దీంతో నాయకుల్లో హడావుడి మొదలైంది. విజయవాడకు రావాలంటూ వైసీపీ పెద్దలు నుంచి పిలుపు రావడంతో ఇప్పటికే కొందరు అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. మరికొందరు మంగళవారం రాత్రి విజయవాడుకు వెళ్లారు. మైనార్టీ అభ్యర్థికి కదిరి టికెట్టు ఖరారు చేసిందనే ప్రచారం కూడా జోరుగా జరుగుతోంది. అయితే వైసిపి అధిష్టానం మాత్రం దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రకటిస్తున్న జాబితాలో మైనార్టీ అభ్యర్థి పేరు ఉంటుందని వైసిపిలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగానే తమ నాయకున్ని విజయవాడకు పిలిపించారని మైనార్టీ నేత అభిమానులు చెబుతున్నారు. ఈ నెల చివరి నాటికి కదిరి వైసిపి నుంచి పోటీ చేసే అభ్యర్థి ఎవరన్నది తేలిపోతుందంటూ ఆ పార్టీ ముఖ్య నాయకులు చెబుతున్నారు.

రాక్షసపాలనకు చరమగీతం : చిలకం

బత్తలపల్లి : వైసిపి రాక్షస పాలనకు చరమగీతం పాడుదామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన తాడిమర్రి మండలంలోని రామాపురం, కునుకుంట్ల, మద్దలచేరువు, బీమరాయుని పేట, పిన్నదరి, ఏకపాదంపల్లి, పుల్లనారాయణ పల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి గ్రామాల్లో తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి మండల కన్వీనర్ చంద్రబాబు నాయుడు, ధర్మవరం రూరల్ కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయరామాంజనేయులు, కోటికి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 20వ తేదీ నుంచి సమ్మెకు సన్నద్ధం అయ్యారు, ధర్మవరం మండలంలో 50 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొననున్నారు. ఈ సమ్మెకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రారెడ్డి మద్దతు తెలిపారు. సమ్మె నిర్వహణకు యుటిఎఫ్ తరపున 5వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, రామకృష్ణనాయక్, పట్టణ అధ్యక్షులు జె. హరికృష్ణ, సమగ్ర శిక్ష ఉద్యోగులు సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి పాలనలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

కదిరి టౌన్ : వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వలిషాబ్ రోడ్డు సచివాలయ పరిధిలో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసా సాదిక్, వైఎస్‌ఛైర్మన్లు, పట్టణ అధ్యక్షులతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా నూతన ఓటరు జాబితా

ప్రజాశక్తి-హిందూపురం

ఓటరు జాబితాలో క్లైమ్, ఆక్షేపణలపై త్వరితగతిన క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఆన్‌లైన్ దరఖాస్తులను లాగిన్ నుంచి క్లియర్ చేయాలని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇవిఎం డిస్ట్రిబ్యూషన్ కౌంటర్, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం ఎంజిఎం పాఠశాలను తనఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీలార్లు, ఎంపిడిఒలు, అధికారులు పాల్గొన్నారు.

అనంతలో బిగ్‌బాస్ రన్నర్ అమర్‌దీప్

ప్రజాశక్తి-అనంతపురం



అభిమానులకు అభివాదం చేస్తున్న అమర్‌దీప్

బిగ్‌బాస్ సీజన్-7లో రన్నరప్‌గా నిలిచిన అమర్‌దీప్ చౌదరిని మంగళవారం నాడు అనంతపురంలో సందడి చేశారు. నగరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో అమర్‌దీప్ అభిమానులు ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య అమర్‌దీప్ తన ఆనందాన్ని పంచుకున్నారు. తపోవనం నుంచి వాయిద్యాల మధ్య ఇంటికి చేరుకున్నాడు. సాయంత్రం టిటిడిలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుల్లితెరలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అమర్‌దీప్ బిగ్‌బాస్ సీజన్-7లో ప్రత్యేకతను చాటుకుని రన్నరప్‌గా నిలిచారు. అమర్‌దీప్ అనంతకు రావడంతో ఆయన్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు టిటిడికి తరలివచ్చారు. ఆయనతో కరచాలనం చేసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. ఈ సన్మాన కార్యక్రమంలో అమర్దీప్‌తో పాటు పలువురు నటులు, పాల్గొన్నారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయండి

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి, ఈ చట్టం అమలు చేస్తే జరగబోయే నష్టాలపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, హితయతుల్లా ఖాన్, న్యాయవాదులు సుదర్శన్, సిద్దు, శ్రీరాములు, రాజశేఖర్, రామిరెడ్డి, నాగేంద్ర, శివశంకర్, కళావతి, రవికుమార్, ఆసిఫ్, రఖీబ్, ఉదయ్ సింహారెడ్డి, అబ్దుల్లా, ఈశ్వర్, మనోహర్, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.



కర పత్రాలను విడుదల చేస్తున్న న్యాయవాదులు

రవాణా శాఖ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి, కదిరి టౌన్

కదిరి పట్టణంలో పలుచోట్ల రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రయివేటు బస్సుల ఇష్టారాజ్యం శీర్షికన సోమవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం కదిరి పట్టణంలో పలుచోట్ల మోటార్ వాహనాల అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. రవాణా శాఖ నుంచి అనుమతులు రికార్డులు సరిగా లేని అంతరాష్ట్ర సర్వీస్ కదిరి బెంగళూరు మధ్య తిరిగే ఎస్ఎల్ఎన్ బస్సును సీజ్ చేసినట్లు ఆయన చెప్పారు.



బస్సురికార్డులు చెక్ చేస్తున్న అధికారి

ఎంపీలను సస్పెండ్ చేయడం తగదు

ప్రజాశక్తి - మడకశిర

పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీలను సస్పెండ్ చేయడం బిజెపి ప్రభుత్వానికి తగదని, ఇది ఆపార్టీ సహనం కోల్పోయి, అసహనానికిలోనై చేస్తున్న చర్యల్లో భాగమేనని డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఆర్. హనుమంతు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ భద్రత వైఫల్యాలపై ప్రశ్నిస్తే చరిత్రలో లేని విధంగా విపక్షాలకు చెందిన 92 మంది సభ్యులను సస్పెండ్ చేయడం అన్యాయమని అన్నారు. ఇరుసభల్లో విపక్షాలు లేకుండా బిల్లులు ఆమోదం చేసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని విమర్శించారు.

తగ్గని సమ్మె హో(పో)రు..


బత్తలపల్లిలో నిర్వహిస్తున్న వంటావార్పు

ప్రజాశక్తి -బుక్కపట్నం

మండల కేంద్రంలో అంగన్‌వాడీలు 8వ రోజు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. వీరికి సిపిఎం, జనసేన పార్టీలు మద్దతు తెలిపాయి. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. రోడ్డుపైనే వంటావార్పు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. కనీస వేతనం, ఇతర న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సమస్యలను పరిష్కరించేంత వరకూ సమ్మెను ఆపేది లేదన్నారు. ప్రభుత్వం ఇదే రకమైన మొండివైఖరి అవలంభిస్తే వచ్చే ఎన్నికల్లో అంగన్‌వాడీలు జగన్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించి సమ్మెను విరిమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, సిపిఎం నాయకులు బ్యాళ్ల అంజి, ముత్యాలు, జనసేన ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, మాజీ సర్పంచి యశోద, సతీష్ కుమార్, అంగన్వాడీ నాయకురాలు మనెమ్మ, షర్మిల పాల్గొన్నారు.

హిందూపురం : రాష్ట్రంలో అధికారంలో ఉన్నా వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ఎపి అంగన్ వాడీ యూనియన్ ప్రాజక్టు కార్యదర్శి లావణ్య అన్నారు. డిమాండ్ల సాధన కోసం గత ఎనిమిది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వివిధ రూపాలలో నిరసన తెలుపుతున్నారు. ఇందులో భాగంగా ఎనిమిదవ రోజు మంగళవారం స్థానిక పెనుకొండ రోడ్డులో ఇందిరమ్మ సర్కిల్‌లో అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో వంటా–వార్పు కార్యక్రమం ద్వారా వినూత్నంగా నిరసన తెలిపి, ప్రధాన రహదారిపై కుర్చోని భోజనం చేశారు. డిమాండ్లు నెరవేర్చవరకు ఉద్యమం ఆగదని ఈ సందర్భంగా అంగన్వాడీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సాంబశివ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు శిరీష, శైలజతో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల కేంద్రంలో గత 8 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెడ్పీ శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ ఇచ్చిన హామీ అమలు చేయకుండా సచివాలయ ఉద్యోగులను ఉసిగొలిపి సెంటర్ల తాళాలు పగలగొట్టిఉద్యమాన్ని నీరు గారుచే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మీనారాయణ, రామచంద్ర, చందు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మావతమ్మ వనజ,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడీల ఆందోళనకు సిఐటియు శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు వాసంతి, ప్రధాన కార్యదర్శి రజియా, వసంత, రజిత, కృష్ణవేణి, సున్నిబేగం, జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు 8వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. అందులో భాగంగా అంగన్వాడీలు ప్లేట్లో గడ్డి పెట్టుకుని తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు బావమ్మ, జయమ్మ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఉద్యమం ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఫక్రుద్దీన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మాబున్నీసా, వరలక్ష్మి, సావిత్రమ్మ, పార్వతమ్మ, లక్ష్మీదేవి, జల నాగవేణి , శ్యామల గౌరీ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 8 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు ఆయాలు రోడ్డు మీదే వంటావార్పులు చేసుకుని సమ్మె చేస్తున్న స్థలంలోనే భోజనాలు చేశారు. సిఐటియు మడకశిర నాయకులు రామాంజనేయులు వీరి సమ్మెకు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గుడిబండ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నాగమణి, కార్యదర్శి మహదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, కార్యకర్తలు కళావతి, తిమ్మరాజమ్మ, లలితమ్మ, రాధమ్మ, గీత, లక్ష్మీదేవి, ఆయాలు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి : వైసిపి ప్రభుత్వానికి అంగన్వాడీల ఉసురు తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎనిమిది రోజులుగా సమ్మె బాటలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఆమె మద్దతు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసనకు ఆమె తన మద్దతు తెలిపారు.

సోమందేపల్లి : మండలంలోని అంగన్వాడీలు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నంబులపూలకుంట : మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారానికి 8వ రోజుకు చేరుకుంది.

గాండ్లపెంట : తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి మెయిన్ రోడ్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద 8వ రోజు అంగన్వాడీలు వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి అంగన్వాడీల నిరసనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, సుమ, ఈశ్వరమ్మ, పార్వతితో పాటు దాదాపు 60 అంగన్వాడీలు పాల్గొన్నారు.

అమరాపురం : మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనలో భాగంగా మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బాబూఖాన్, యూనియన్ లీడర్లు నాగమణి, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : అంగన్వాడీలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోని జగన్మోహన్‌రెడ్డి జరగబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తున్నారని సిఐటియు నాయకులు జిఎల్ నరసింహులు విమర్శించారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ ప్రధాన కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నరసింహులు, జగన్మోహన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మాబున్నీసా మాట్లాడుతూ అంగన్వాడీల ఉసురు జగన్మోహన్ రెడ్డికి తగలక తప్పదు అన్నారు. సమ్మెలోనే భాగంగా బుధవారం భిక్షాటన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి సమ్మె కొనసాగిస్తామని సిఐటియు నాయకులు తెలిపారు.

నల్లచెరువు : అంగన్వాడీల సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి రమేష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

లేపాక్షి : అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం వంటా వార్పు చేసి పంక్తి భోజనాలు చేసి నిరసన తెలిపారు.

ముదిగుబ్బ : అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం నిర్వహించిన ఆందోళనకు సిపిఎం సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న ,సిపిఎం సిఐటియు నాయకులు బాబు, వెంకటేష్, పోతలయ్య, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, చాంద్‌బాషా, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు పాల్గొన్నారు

ధర్మవరం టౌన్ : ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు సమ్మెను విరమించేదిలేదని అంగన్వాడీ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం ఎనిమిదవ రోజుకు చేరింది.అంగన్వాడీలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగనఅశ్వర్ధనారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధు, పట్టణ కార్యదర్శిరవి, చేనేతసంఘం తాలూకా కార్యదర్శి వెంకటనారాయణ సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం పట్టణ కార్యదర్శి నాగార్జున, సీనియర్ నాయకులు ఎస్‌హెచ్ బాషా, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ ఖాన్, రైతుసంఘం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


చిలమత్తూరులో అంగన్వాడీల ఆందోళనలో మాట్లాడుతున్న నాయకులు


ధర్మవరంలో అంగన్వాడీల సమ్మెకు నాయకుల మద్దతు


హిందూపురంలో రోడ్డుపై భోజనం చేస్తున్న అంగన్వాడీలు


సోమందేపల్లిలో అంగన్వాడీల నిరసన

ఆరోగ్య కేంద్రానికి ఫ్రిడ్జ్ వితరణ

తలుపుల : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైసిపి జోనల్ ఇన్‌ఛార్జి చింతకుంట కృష్ణారెడ్డి ఫ్రిడ్జ్ వితరణ చేశారు. తన తల్లి చింతకుంట రామసుబ్బమ్మ జ్ఞాపకార్థం ఆరోగ్య కేంద్రానికి ఫ్రిడ్జి అందజేసినట్లు ఆయన చెప్పారు. ఈసందర్భంగా కృష్ణారెడ్డికి వైద్యులు అల్తాఫ్, హర్షిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : మండలంలోని గంటాపురం గ్రామంలో కంది పంటకోతప్రయోగాలను నిర్వహించారు. ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీ నరసింహాశర్మ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు జాంపుల సూర్యనారాయణ సాగు చేసిన కంది పొలంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాండురంగ, విఎహెచ్ఎ హసీనాబీ, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీనివాసనాయక్, డివిజనల్ డివైఎస్ఒ గోపాల్, ఎఇఒ ఉపేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని చిన్న మంతూరులో అధికారులు మంగళవారం కందిపంట ప్రయోగాలను నిర్వహించారు. రైతులు రామన్న, నాగమ్మ పొలాల్లోని కంది పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ అంజాద్, శివజ్యోతి, ఇన్సూరెన్స్ అధికారి మోహన్, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

కదిరి టౌన్ : బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై పట్టణంలోని కూటాగుల్ల మున్సిపల్ హైస్కూల్‌లో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ చెన్నకృష్ణ, రెడ్స్ కోఆర్డినేటర్ ఎల్లప్ప మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సత్యర్థి ఫౌండేషన్ వారి సహకారముతో రెడ్స్ సంస్థ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాగ్రాంలో భాగంగా 10 మండలాలలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రాజు, రెడ్స్ సిబ్బంది బాబ్జాన్, శారద, మెహతాజ్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రావినాయక్ వినియోగదారులఫోరమ్ కోఆర్డినేటర్ ధర్మా రెడ్డి, లక్ష్మీపతి, వేమనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణతశాతం పెంచాలి

మడకశిర : గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలని ఎంఇఒ శ్రీధర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తోందన్నారు. అనంతరం బిజీ హళ్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు.

దుప్పట్లు పంపిణీ

పుట్టపర్తి రూరల్ : క్రిస్మస్ సందర్భంగా కర్నాటక నాగేపల్లి లోని కింగ్స్ చర్చ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు . మంగళవారం ఫాస్టర్ అరుణ్ కుమార్ సులోమి ఆధ్వర్యంలో 20 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏంజెల్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి : యుటిఎఫ్


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో ఏవో వెంకటనారాయణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ రెండు సంవత్సరాలుగా ఆలస్యంగా వేతనాలు జమ చేస్తున్నారన్నారు. పిఆర్‌సి ముందు పిఆర్‌సి తర్వాత డిఎ బకాయిలతో పాటు, జెడ్‌పిసిఎఫ్, ఎపిజిఎల్ఐ తదితర బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి దశలవారీగా ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 19 న ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులకు వినతి పత్రాలు సమర్పిస్తామని, ఈనెల 27న తాలూకా, డివిజన్లలో ఆరు గంటలపాటు ధర్నాలు, జనవరి 3న జిల్లా కేంద్రంలో 12 గంటలపాటు ధర్నాలు, నిరసనలు జనవరి 7, 8 తేదీలలో 36 గంటల పాటు ధర్నా నిర్వహిస్తామన్నారు. అప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బూతన్న, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, నరేష్ కుమార్, నాయకులు నారాయణస్వామి, బాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పురపాలక సంఘ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. 21న స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ హాజరవుతారన్నారు.అధికసంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని సత్యసాయి జిల్లా యుటిఎఫ్ కోశాధికారి డి. శ్రీనివాసులు, కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, కదిరి పట్టణ యుటిఎఫ్ నాయకులు మధుసూదన్, భార్గవ, ఖాజా, ఫయాజ్, పవన్ కోరారు.

బాధితుడికి 'చిలకం' ఆర్థికసాయం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పట్టణంలోని రాంనగర్‌కు చెందిన చింతారమణదాస్ కుమారుడి వైద్య చికిత్సల కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. చింతరమణదాసు కుమారుడు ధర్మతేజ ఇటీవల విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడి బెంగుళూర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. అయితే వైద్యచికిత్సల కోసం తండ్రి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న చిలకం మధుసూదన్‌రెడ్డి స్పందించి రూ.10వేల నగదును తన నివాసంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్తపేట ఆది, నరేష్‌నాయుడు, అఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న 'చిలకం'

సౌత్ జోన్ హాకీ పోటీలకు కెహెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

సౌత్ జోన్ హాకీ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం రాజేష్, ఎస్ మద్దిలేటి, డి లోకేష్ నవంబర్ నెల 23, 24వ తేదీలలో ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక అయ్యారన్నారు. ఎంపికైన ఈ విద్యార్థులు భారతి దాసన్ యూనివర్సిటీలో ఈనెల 23వ తేదీ నుండి ప్రారంభమయ్యే సౌత్ జోన్ హాకీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ త్రివేణి, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీముల్లా, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, పావని, భువనేశ్వరి, పుష్పావతి, కె. స్వామి తదితరులు అభినందించారు.

లెదర్‌పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి మడకశిర

లెదర్‌పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఆర్. హనుమంత కోరారు. మంగళవారం మడకశిర పర్యటనకు వచ్చిన ఆయన సబ్ కలెక్టర్ కార్తిక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చర్మకారుల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని అన్నారు. వీరిని ఆదుకోవటానికి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరువైందని విమర్శించారు. ఇరవై ఏళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం మలుపు పథకాన్ని రూపొందించిందన్నారు. ఆ పథకంకింద గడచిన ఇరవై ఏళ్లలో కేవలం 14 వేలమందికి నామ మాత్రంగా శిక్షణ ఇచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి చర్మకారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర, కుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యువగళం ముగింపు సభకు తరలిన నాయకులు


యువగళం సభకు వెళుతున్న గోరంట్ల నాయకులు

పుట్టపర్తి క్రైమ్ : యువగళం పాదయాత్ర ముగింపు ర్యాలీకి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీగా టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తన అనుచరులతో విజయోత్సవ సభకు వెళ్లి తాడేపల్లి లో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మాజీ మంత్రి పల్లె బెంగళూరు నుంచి విమానంలో బయలుదేరి వెళ్లారు.

గోరంట్ల : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విశాఖపట్నంలో ఈనెల 20న ముగింపు చేయుచున్న సందర్భంగా గోరంట్ల మండలం నుండి టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో మంగళవారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గం తెలుగు రైతు కార్యదర్శి గంగంపల్లి, నరసింహులు, నరేష్ కుమార్ యాదవ్ తోపాటు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

ఓబుళదేవర చెరువు : యువగళం పాదయాత్ర ముగింపు సభకు మండలము నుండి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటరీ తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొగాకు జాకీర్ అహ్మద్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జెరిపిటి అంజనప్ప, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజనేయులు, జిల్లా బోయ సాధకారిక కమిటీ సభ్యులు కొండే ఈశ్వరయ్య, పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి యనమల గంగాధర్, మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి గండికోట ఇర్షాద్, నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు పొగాకు షానవాజ్, మస్తానమ్మ, అంజన్ రెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు తరలివెళ్లారు.

మడకశిర : యువగళం పాదయాత్ర జనగళంగా మారిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి అన్నారు. యువ గళం పాదయాత్ర ముగింపు సభకు నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, విశ్రాంత ఇంజనీర్ మల్లికార్జున, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, దాసి రెడ్డి, గణేష్, కుమారస్వామి, మద్దనకుంటప్ప బయలుదేరి వెళ్లారు.

నీటి సంపులోపడి చిన్నారి మృతి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన ముత్యాలు, బాగ్యమ్మ దంపతుల కుమారుడు మేఘశ్యామ్ (2) నీటిసంపులో పడి మృతిచెందాడు.స్థానికులు తెలిపిన వివరాలు.. ముత్యాలు కుమారుడు మేఘశ్యాం ఇంటి వద్ద మంగళవారం ఆడుకుంటూ ఉండగా ప్రమాదవ శాత్తు పక్కనే ఉన్న నీటి సంపులోకి పడి మృతిచెందాడు. చిన్నారి మృతితో ఇందిరమ్మకాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సెబ్ అధికారుల దాడులు

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో అక్రమ మద్యం, మట్కాపై సెబ్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. మంగళవారం పుట్టపర్తి , ధర్మవరం మునిసిపాలిటీలలో కదిరి గేట్ క్రాస్ లో మట్కా కేసు నమోదు చేసి నిందితుడిని ధర్మవరం పోలీసులకు అప్పగించారు. తనకల్లు సెబ్ పరిధిలో నిందితుడిని అరెస్టు చేసి 25 కర్నాటక మద్యం పాకెట్లు సీజ్ చేశారు. హిందూపూర్ సెబ్ పరిధిలో నిందితుడిని అరెస్టు చేసి 48 కర్నాటక మద్యం పాకెట్లు సీజ్ చేశారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ముదిగుబ్బ: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. మల్లేపల్లి గ్రామ సచివాలయ పరిధిలో రూ.3,26,44, 000 అంచానా వ్యయంతో నిర్మించిన పనులను ప్రారంభించారు.అనంతరం మండల పరిధిలోని మల్లేపల్లి, తప్పెట వారి పల్లి పంచాయతీ పరిధిల్లో గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం అమలు పర్చుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమల సేవే నాయక్, మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కృష్ణమ్మ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ సచివాలయాల కార్యదర్శులు భాస్కర్, రంజిత్ రెడ్డి, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, పరంధామ రెడ్డి, దొరిగిల్లు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుడా ఛైర్‌పర్సన్‌గా లక్ష్మీనరసమ్మ కొనసాగింపు

పుట్టపర్తి అర్బన్ : పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీ నరసమ్మ పదవీకాలం ముగియడంతో తిరిగి ఆమెనే ఛైర్‌పర్సన్‌గా కొనసాగించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆమెకు ఉత్తర్వులు మంగళవారం అందాయి. 2021 జులై నెలలో పుడా ఛైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనరసమ్మకు ఈ ఏడాది జూలై 21న పదవీకాలం ముగియగా తిరిగి ఆమెనే కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవి వచ్చే జూలై వరకు కొనసాగించనున్నారు.

సోదరభావంతో మెలగాలి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూ–ముస్లీంలు సోదరభావంతో మెలుగుదామని వక్తలు పిలుపునిచ్చారు. హిందూ–ముస్లీం సోదర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్లీం నగారా అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా అధ్యక్షతన స్థానిక జామీయా మసీదు కార్యాలయంలో సోదరభావ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ ముతవల్లీ నూరుల్లా, షబ్బీర్, లతీఫ్ సేట్, అబ్దుల్ సలామ్, అర్షద్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'బిట్' విద్యార్థులు

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ – 2023లో బిట్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ఎంపికైన క్రీడా కారులను మంగళవారం కళాశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

వైసిపి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నేతృత్వంలో ధర్మవరం నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మీ తెలిపారు. పట్టణంలోని 24వ వార్డులో పార్థసారథి నగర్–1 సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె వైస్ చైర్మన్లతో పాటు వార్డు కౌన్సిలర్లతో కలిసి రూ.23.64 కోట్లకు సంబంధించిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్, వార్డు ఇన్‌ఛార్జులు రాయపాటి రామకృష్ణ, చాంద్‌బాషా, చెలిమి పెద్దన్న, కత్తే పెద్దన్న, సుభాన్‌బాషా, పెద్దిరెడ్డి, జింక కంబగిరి, కుమారస్వామి, రాయపాటి రామకృష్ణ, చెలిమి పెద్దన్న, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు